నేడు వినోదోత్సవం

విశాలాంధ్ర-సింహాచలం: ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి వార్షిక తిరు కళ్యాణ ఉత్సవాల్లో భాగంగా నేడు(ఆదివారం) 06-00 గం: సుప్రభాత దర్శనం, అవకాశ దర్శనాలు. ఉ॥ 08-00 గం॥ల నుండి వినోదోత్సవము, ముత్యాల పల్లకీ సేవ. మ॥ 11-30 గం॥ల నుండి మ॥ 2-30 గం॥ల వరకు మహా సంప్రోక్షణం, ఆరాధనం, బాలభోగం, మంగళాశాసనము, రాజభోగము, మధ్యాహ్న విరామం. మ॥ 11-30 గం॥ల నుండి మ॥ 2-30గం॥ల వరకు దర్శనములు నిలుపుదల చేయబడును. మ॥ 2-30 గం॥ల నుండి సా॥ 6-00 గం॥ల వరకు దర్శనములు. సా॥06-00 గం॥ల నుండి (దర్శనాలు నిలుపుచేయబడును) ఆరాధనం, శ్రీ పుష్ప యాగము, ద్వాదశారాధనలు, సప్తావరణం, దర్పణసేవ, సంవాద సేవ, ఉయ్యాల సేవ, పవళింపు, ఏకాంత సేవ.

15 నుంచి చేపలవేట నిషేధం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: ఏపీలో సముద్ర తీరప్రాంతంలో చేపలవేటను నిషేధిస్తూ కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మత్స్యవనరుల పరిరక్షణలో భాగంగా ఏప్రిల్ 15 నుంచి జూన్ 14వ తేదీ వరకు మొత్తం 61రోజులపాటు సముద్ర తీరంలో చేపల వేటపై నిషేధం విధిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. సంప్రదాయ నాటు పడవలు మినహా మెకనైజ్డ్, మోటరైజ్డ్ పడవలు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని పేర్కొంటూ ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చింది. విశాఖ ఫిషింగ్ హార్బర్లో వేటనిషేధం అమలతో మత్యకారులు రెండు నెలలపాటు ఉపాధికి దూరమై ఆర్థిక ఇబ్బందులకు గురవుతారని అనేక మంది మత్స్యకారులు తెలియజేశారు.

కెజిబివి లో కాంఫౌండ్ వాల్ , అదనపు తరగతులను ప్రారంభించిన గంటా

విశాలాంధ్ర-భీమిలి : భీమిలి శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు భీమునిపట్నం గొల్లలపాలెం లో ఉన్న కెజిబివి పాఠశాలలో నూతనంగా నిర్మించిన కాంపౌండ్ వాల్ ను ,అదనపు తరగతులు ప్రారంభించారు. రూ. 34.80 లక్షలతో కాంఫౌండ్ వాల్ , అదేవిధంగా రూ. 41.60 లక్షలతో అదనపు తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రెండవ వార్డు,మూడవ వార్డు కార్పొరేటర్ లు గాడు చిన్నికుమారి లక్ష్మి , గంటా అప్పలకొండ,టీడీపీ సీనియర్ నాయకులు గాడు అప్పలనాయుడు ,జనసేన పార్టీ అధ్యక్షురాలు పరిమి భువనేశ్వరి, టీడీపీ నాయకులు అనీల్ ప్రసాద్,టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు, టీడీపీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. రెండో వార్డు టీడీపీ అధ్యక్షులు బడిగింటి నీలకంఠం , యూనిట్ ఇన్ ఛార్జ్ చోడిపిల్లి సాయి జై శంకర్ తదితరులు పాల్గొన్నారు మరియు స్థానిక తెలుగుదేశం నాయకులు బోయి పోతురాజు, కోల అప్పారావు, కోనాడ నారాయణరావు, బోయి ఆశారెడ్డి, బోయి అప్పలరెడ్డి, ఎరుసు అప్పారావు, బోయి సాయిరెడ్డి, బోయి శంకర్ రెడ్డి, పి కనకారావు, కోనాడ కనకారావు, చిల్ల ఎర్రయ్య రెడ్డి, పిట్టా వెంకట్రావు,చేట్ల రమణ, చేట్ల గురుమూర్తి రెడ్డి, గణేష్ రెడ్డి, రిక్క సత్య, చిల్ల అప్పలరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీ కి ర్యాంకుల పంట

విశాలాంధ్ర-పద్మనాభం: పద్మనాభం మండలం కేజీబీవీ విద్యార్థులు ఇంటర్ మొదటి సంవత్సరము ద్వితీయ సంవత్సరము పరీక్షా ఫలితాల్లో సత్తా చాటారు. ర్యాంకులు పంట పండించారు. కేజీబీవీ ప్రిన్సిపాల్ కె గ్రేస్ లిల్లీ తెలియజేసిన వివరాల మేరకు నేడు విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాలు కేజీబీవీ స్కూల్ పద్మనాభం నందు ద్వితీయ సంవత్సరం సంబంధించి 26 మంది విద్యార్థులు హాజరవుగా 23 మంది విద్యార్థులతో 88.4% అత్యధిక మార్కులతో 907 జి దివ్య మొదటి స్థానంలోనూ ఆర్ శిరీష 895 మార్కులతో రెండో స్థానంలోనూ అదేవిధంగా మొదటి సంవత్సరం 452 మార్కులతో ఎం సుస్మిత మొదటి స్థానంలోనూ 421 మార్కులతో బి సంజన రెండో స్థానంలోనూ, సి హెచ్ హేమలత 3వ స్థానం వచ్చినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే గ్రేస్ లిల్లీ తెలియజేయడమైనది.

కూటమి ప్రభుత్వం హామీలు అమలు చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర-తగరపువలస : తగరపువలస సిపిఐ ఆఫీసు సమావేశంలో భీమిలి ఏరియా కార్యదర్శి కాను రాంబాబు సహాయ కార్యదర్శి మోర అప్పలరాజు కార్యకర్తలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో కూటమి ప్రభుత్వం పది నెలలు కావస్తున్న ఇంతవరకు వారి పరిపాలనలో ప్రజలకు ఒరిగేదేమీ లేదని అన్నారు ఎలక్షన్ ముందు ఇచ్చిన హామీలన్నీ నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉందని, ఎలక్షన్ ముందు పేద ప్రజలకు రెండు సెంట్లు స్థలాలు గ్రామీణ ప్రాంత ప్రజలకు మూడు సెంట్లు స్థలాలు అలాగే నిర్మాణంకి ఐదు లక్షలు డబ్బులు ఇస్తారని హామీ ఇచ్చారు మరి 10 నెలలు కావస్తున్న ఇంతవరకు కూడా హామీలు నిలబెట్టుకోలేదు అలాగే ఉగాదికే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు ఏర్పాటు చేస్తామన్నారు మరి అర్హులైన లబ్ధిదారులకు మూడు సిలిండర్ కి విడిపించిన వినియోగదారులకు సకాలంలో డబ్బులు కూడా పడే సందర్భం కనిపించడం లేదని వాళ్ళు తెలియజేస్తున్నారు. మరి అవి కూడా సరిగా సకాలంలో పడేటట్టుగా చూడాలని సిపిఐ తరపున తెలిపారు. కావున త్వరగా ఇవన్నీ ప్రజా సమస్యలు పట్టించుకొని పరిష్కారం చేయాలని ఈ కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో ఆదినారాయణ లక్ష్మణరావు సన్నిబాబు అప్పారావు రమేష్ గోవిందు మొదలగు కార్యకర్తలు పాల్గొని ఉన్నారు.

పెంటమ్మ తల్లి పండుగ సదురు ప్రారంభం

విశాలాంధ్ర -పెదగంట్యాడ: ఏప్రిల్ 14 సోమవారం జరగ నున్న పెంటమ్మ అమ్మవారి పండుగ అనుపు ఉత్సవాల్లో భాగంగా శనివారం దల్లివాని పాలెం అమ్మవారి పూజారి గృహం లో సదురు కార్యక్రమం జరిగింది. ఈరోజు నుండి భక్తి శ్రద్దలతో పూజర్లు అమ్మవారిని కొలుస్తు సోమవారం నాటి అనుపు ఉత్సవానికి పెంటమ్మ అమ్మవారిని ఆహ్వానిస్తామని పూజర్లు తెలిపారు. ఈ సందర్భంగా అమ్మవారి మహిళ భక్తులు పసుపు నీళ్లతో అభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమం లో పెంటమాంబ ఆలయ కమిటీ డైరెక్టర్లు గోందేశీ మహేశ్వర రెడ్డి, పులి వెంకట రమణ రెడ్డి, గోందేశీ అప్పలరెడ్డి గోందేశీ సత్య రావు యేల్లేటి శ్రీనివాసరావు, కె ఎన్ రెడ్డి, గంట్యాడ పైడిరాజు మొల్లి రమణతో కోశాధికారులు పిట్ట కుంచరావు, ముద్దుర్తి శ్రీరామమూర్తి, పాల అప్పారావు పెంట మాంబ అమ్మవారి పూజర్లు పాల అప్పలరెడ్డి, తిప్పల శ్రీనివాసరెడ్డి, గోందేశీ సుమన్ రెడ్డి, ఎంపడా గోవింద రెడ్డి, పిట్ట గురునాద్, పిట్ట బాంబు,కోరిబిల్లి గోవింద లతో పాటు గ్రామ పెద్దలు, దొడ్డి పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆవిష్కరణ

విశాలాంధ్ర-భీమిలి : భీమిలి ఐశ్వర్య వెంకటేశ్వర స్వామి వారి సప్తమ వార్షిక బ్రహ్మోత్సవాల గోడ పత్రిక ఆలయ ధర్మకర్తలు కలిగొట్ల వారి కుటుంబ సభ్యుల స్వహస్తము లతో ఆవిష్కరించ బడినది. ఈ బ్రహ్మోత్సవాలు తేదీ . 09-05-2025 శుక్రవారం నుండి 14-05-2025 బుధవారం వరకు ఆలయ ట్రస్టీస్ కలిగొట్ల సూర్యనారాయణ మూర్తి, కలిగొట్ల శ్రీరామచంద్ర మూర్తి, కె వి భానోజిరావు, కె శ్రీనివాసరావు, కోశాధికారి వి బంగార్రాజు, హరినాథరెడ్డి,వారి ఆధ్వర్యంలో అత్యంత వైభవముగా జరుపబడునని ఆలయ ట్రస్టీస్ తెలిపారు. కార్యక్రమం ఆలయ అర్చకులు పురాణం శేషాచార్యులు, విష్ణు, శ్రీ ముప్పిరాల అనంతాచార్యుల పర్యవేక్షణలో జరుగునని తెలియ జేశారు.

చందనోత్సవంకు తిప్పే బస్సులన్నీ ఫిట్ గా ఉండాలి : ఆర్.ఎం

విశాలాంధ్ర-సింహాచలం: ఏపీ.ఎస్ఆర్టీసీ రీజనల్ మేనేజర్ బి అప్పలనాయుడు సింహాచలం డిపో తనిఖీ చేసారు. చందనోత్సవంకు తిప్పే బస్సులన్నీ ఫిట్ గా ఉండాలన్నారు. వివిధ విభాగాలు సింహాచలం ఆర్టీసీ డిపోలో తనిఖీ చేసి మరింత మెరుగైన సేవలు ప్రయాణికులకు ఇవ్వాలని మెకానికల్ సిబ్బందికి, డ్రైవర్ కండక్టర్లకు, సూపర్వైజర్లకు సూచన చేసారు. ఈ సందర్భంగా ఈనెల 30 వ తేదీ న జరగబోయే చందనోత్సవము, చందన యాత్ర సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ నుండి కొండపైకి ఏపీఎస్ఆర్టీసీ 51 బస్సులు తిప్పనున్నామని, ఈ బస్సులన్నీ కూడా తనిఖీ చేసి సర్టిపై చేయవలసిన అవసరం ఉందని, గ్యారేజీ సిబ్బందికి తెలియజేసారు. విశాఖ జిల్లా కలెక్టర్ ఆదేశ ప్రకారంగా సింహాచలం దేవస్థానం వారి ఆదేశిస్తున్న ప్రకారంగా బస్సులను 35 బస్సులు గోశాల సింహాచలం కొండపైకి 10 బస్సులు అడివి వరం నుండి సింహాచలం కొండపైకి షటిల్ సర్వీసులుగా, మరికొన్ని ఆరు బస్సులు శ్రీనివాస్ నగర్ నుండి అడవివరం వరకు షటిల్ సర్వీసులుగా ఉచితంగా తిప్పబడునని, ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యంగా ఉండకుండా తగు ఏర్పాట్లు దేవస్థానం వారు చేస్తున్నారని తెలియజేసారు. ఆర్టీసీ సిబ్బంది అందరూ ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలని సూచనలు చేసి తెలియజేశారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ చీఫ్ మెకానికల్ ఇంజనీర్ , డిపో మేనేజర్ సింహాచలం రాజశేఖర్, అసిస్టెంట్ ఇంజనీర్ శ్రీనాయుడు, కొండలరావు సేఫ్టీ డ్రైవింగ్ ఇన్స్పెక్టర్స్ ఎమ్మెస్ రావు, ఇక్బాల్ ఆర్టీసీ సిబ్బంది అందరూ సింహాచలంలో పాల్గొన్నారు.

15న పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు : ఈఓ గాయత్రీ

విశాలాంధ్ర-విశాఖపట్నం: ఈ నెల 15వ తేదీ మంగళవారం పెదవాల్తేరు శ్రీ కరకచెట్టు పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని ఆలయ కార్య నిర్వహనాధికారిణి గాయత్రి తెలిపారు. దీనికి సంబంధించి దేవాలయం ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఈ జాతర నిర్వహణకు అవసరమైన ఏర్పాట్లు శర వేగంగా జరుగుతున్నాయన్నారు. ఏప్రిల్ 4వ తేదీ శుక్రవారం నుంచి మే 6వ తేదీ మంగళవారం వరకు ఆలయంలో వార్షిక జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. 14వ తేదీ సోమవారం తోలేళ్ళ ఉత్సవం, 15వ తేదీ మంగళవారం అనుపు ఉత్సవం, 22వ తేదీ మంగళవారం మారువారం, 26వ తేదీ శనివారం మహా అన్నదానం తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తా మన్నారు. ఆ జాతరకు వచ్చే భక్తులకు అన్ని సదుపాయాలు కల్పిస్తా మన్నారు. వృద్దులకు, చిన్న పిల్లలకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నా మన్నారు. భక్తుల కోసం చలువ పందిళ్ళువేసి క్యూ లైన్లు ఏర్పాటు చేశామన్నారు. మంచి నీరు, మజ్జిగ పంపిణీకి ఏర్పాట్లు చేశా మన్నారు. చిన్న పిల్లలకు పాలు, బిస్కట్లు పంపిణీ చేస్తా మన్నారు. వీటికి అందరూ సహకరిం చాలని ఆమె కోరారు. ఈ మీడియా సమావేశంలో పాల్గొన్న తూర్పు నియోజవర్గ టీడీపీ సీనియర్ నాయకుడు బైరెడ్డి పోతన రెడ్డి మాట్లాడుతూ పెద వాల్తేరు చుట్టుప్రక్కల గల 14 గ్రామాల ఇలవేల్పు అయిన శ్రీ పోలమాంబ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవంలో పలు సాంస్కృతిక, ఆధ్యాత్మిక, వినోద కార్యక్రమాలు నిర్వహిస్తా మన్నారు. ఈ మీడియా సమావేశంలో ఆలయం మాజీ చైర్మన్ మరడ వెంకట శ్రీనివాస రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకుడు చిన్నపిల్లి ఆనందరెడ్డి, టీడీపి నాయకుడు దేముడు బాబు, దేవస్థానం పురోహితులు పి.శ్రీనివాస చక్రవర్తి ఆచార్యులు, శ్రీనివాస శర్మ, అప్పలా చార్యులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

టిటిడి చైర్మన్ ముసుగులో కరుణాకర్ రెడ్డి ఆస్తులు దోచుకున్నారు

టీడీపీ జిల్లా అధ్యక్షులు గండి బాబ్జి

విశాలాంధ్ర-విశాఖ సిటీ : టీటీడీ చైర్మన్ గా ఉన్న సమయంలో కరుణాకర్ రెడ్డి ఎన్ని ఆస్తులు దోచుకున్నారో అందరికి తెలుసు అని రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి అన్నారు . శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తొందరలో ప్రతిఫలం అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. గోవుల సంరక్షణ కు టీటీడీ లక్షలాది రూపాయలు ఖర్చుపెడుతుంది అని అన్నారు . టీటీడీ గోవుల సంరక్షణ కు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుంది. టిటిడీ లో గతంలో దోచుకున్న డబ్బులు బయటకు తీయడానికి బోర్డు ఆలోచన చేస్తుందని చెప్పారు. కరుణాకర్ రెడ్డి దోపిడీలు బయటపడతాయని భయపడి ఎదురుదాడి చేస్తున్నారు అని అన్నారు. టిటిడి లో జరుగుతున్న అభివృద్ధి ని చూసి కరుణాకర్ రెడ్డి ఓర్వలేకపోతున్నారు అని ఎద్దేవా చేశారు. టీటీడీ లో గోవుల సంరక్షణ ఎలా జరుగుతుందో కరుణాకర్ రెడ్డి స్వయంగా వెళ్లి పరిశీలించాలన్నారు. వైసీపీ నాయకులు లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలి అని హెచ్చరించారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళిక తో సీఎం చంద్రబాబు ముందుకు వెళ్తున్నారన్నారు. వైసీపీ ప్రభుత్వం హయాంలో ఎన్ని అరాచకాలు జరిగాయో ప్రజలకు తెలుసని, అన్ని త్వరలో బయటకు వస్తాయి అని తెలిపారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు గొంపా సత్యనారాయణ, ఉత్తర నియోజకవర్గం నాయకులు వెల్లంకి భరత్ పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా కు అంతరాయం

విశాలాంధ్ర-ఆనందపురం : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జోన్ 3 పోలాకి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు నేడు గంభీరం ఏపీఐఐసీ ఇండస్ట్రియల్ ఏరియా తదితర ప్రాంతాలకు,11 కెవి మరమ్మత్తులు నిమిత్తం ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఆనందపురం మండలంలో గంభీరం ,ఏపీఐఐసీ ప్రాంతాలకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని, ప్రజలు సహకరించవలసిందిగా ఎలక్ట్రికల్ ఏఈ మండల.అప్పలనాయుడు తెలిపారు.

ఇంటర్ లో సత్తా చాటిన తాటిపూడి లిఖిత శ్రీ

విశాలాంధ్ర-పెందుర్తి: ఇంటర్ మొదటి సంవత్సరం ఫలితాల్లో జీవీఎంసీ 97 వార్డు చిన్నముషిడివాడ, శాంతినగర్ కి చెందిన తాటిపూడి లిఖిత శ్రీ సత్తా చాటింది. బోయపాలెం శశి కాలేజీలో బైపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న లిఖిత శ్రీ 440 మార్కులకి గాను 433 మార్కులు సాధించి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా లిఖిత శ్రీ మాట్లాడుతూ డాక్టర్ కావడమే లక్ష్యంగా చదువుతున్నట్లు తెలిపారు. డాక్టర్ గా పేదలకు ఉచిత వైద్యం అందించడమే తన కోరిక అని అన్నారు. అలాగే శశి విద్యాసంస్థల యాజమాన్యం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల మెరుగైన విద్యా బోధన వలన తనకు 433 మార్కులు వచ్చాయని తెలిపారు. జూనియర్ ఇంటర్ లో విశేష ప్రతిభ కనబరిచిన లిఖిత శ్రీ ని శశి విద్యాసంస్థల చైర్మన్ బూరుగుపల్లి వేణుగోపాలకృష్ణ, వైస్ చైర్మన్ మేకా నరేంద్ర కృష్ణ, అకడమిక్ డైరెక్టర్ మేక క్రాంతి సుధ, కళాశాల ఇన్చార్జ్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు తాటిపూడి లిఖిత శ్రీ ని అభినందించారు. తమ కుమార్తె లిఖిత శ్రీ మంచి మార్కుల్లో ఉత్తీర్ణత సాధించడం పట్ల ఆమె తండ్రి డాక్టర్ తాటిపూడి. వి. వి. సత్యనారాయణ, రామలక్ష్మి దంపతులు ఆనందం వ్యక్తం చేశారు. పదవ తరగతిలో కూడా 584 మార్కులు వచ్చాయని తెలిపారు. అలాగే ఉత్తమ విద్యను అందిస్తున్న శశి యాజమాన్యానికి, అధ్యాపకులకు ధన్యవాదాలు తెలియజేశారు.

ఇంటర్ ఫలితాలు శ్రీ వివేకానంద కళాశాల విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర -ఆనందపురం: ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం శనివారం ప్రకటించిన ఫలితాలు ఆనందపురం మండలం బంటుపల్లి గ్రామ పంచాయతీలు ఉన్న శ్రీ వివేకానంద జూనియర్ కళాశాల ముగ్గురు విద్యార్థులు అత్యుత్తమైన ప్రతిభను చాటారు .అందులో భాగంగా ప్రథమ సంవత్సరం ఇంటర్మీడియట్ ఎంపీసీలో ఆనందపురం గ్రామానికి చెందిన, శ్రీహర్షిని 464/470, పాలవలస గ్రామానికి చెందిన ఎం .రామలక్ష్మి 459/470, మారికవలసకు చెందిన బి .తన్మయ 455/470, మార్కులతో ప్రభంజనం సృష్టించారు. ద్వితీయ సంవత్సరంలో భోగాపురం మండలం కు చెందిన,యు. గాయత్రి 986/1000, వేములవలస ఎల్ .మధుప్రియ 982/1000, పద్మనాభం మండలం గెద్దపేట గ్రామానికి చెందిన, జి. షర్మిల 977/1000 మార్కులు సాధించారు. కళాశాల కరస్పాండెంట్ టీ .పైడినాయుడు ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో, విద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ కార్పొరేట్ కళాశాలలకు దీటుగా ఫలితాలు సాధించామని, పేద విద్యార్థులకు అతి తక్కువ ఫీజులతో బోధన అందిస్తున్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ టీ.పైడినాయుడు, ప్రిన్సిపాల్ మీసాల అప్పలరాజు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో967 మార్కులు సాధించిన కెజిబివి విద్యార్థిని

విశాలాంధ్ర-భీమిలి: భీమునిపట్నం మండలంలోని కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో ఇంటర్ ఫలితాలు లో ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో భరణి కాని వెంకటలక్ష్మి 967 మార్కులు సాధించి మొదటి స్థానంలోను,954 మార్కులతో గొలగాని జ్యోత్స్న ద్వితీయ స్థానంలో ,934 మార్కులతో బేరి నేహా తృతీయ స్థానంలో నిలిచినట్లు ప్రిన్సిపాల్ గంగా కుమారి తెలిపారు. మొత్తం ద్వితీయ సంవత్సరంలో 6 గురు విద్యార్థినులు 900 మార్కులు పైగా సాధించారనీ , ఇంటర్ ప్రథమ సంవత్సరంలో 434/440 సిరపరపు ప్రణతి మొదటి స్థానంలో నిలవగా, బేపల లీల 421 మార్కులతో ద్వితీయ స్థానంలో ను,రుత్తల గౌతమి 413 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచిందనీ తెలిపారు. ప్రథమ సంవత్సరంలో మొత్తం 440 కి 400 మార్కులు సాధించిన విద్యార్థినులు 4 గురు ఉన్నారనీ అన్నారు. ఇంటర్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినులను సమగ్ర శిక్షా ఎపిసి డాక్టర్ జె. చంద్ర శేఖర్ రావు ప్రత్యేకంగా విద్యాలయానికి వచ్చి అభినందించారుడిఈఓ ప్రేమ్ కుమార్ , జిసిడిఓ డాక్టర్.కలీషా బేగం ,ఎంఈఓ 1 శివ రాణి ,ఎంఈఓ 2జయప్రద , విద్యాలయం ప్రిన్సిపాల్ గంగా కుమారి విద్యార్థినులను అభినందించారు.

సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు విజయకేతనం

విశాలాంధ్ర-మల్కాపురం: ప్రభుత్వం ప్రకటించిన ఇంటర్మీడియట్ ప్రథమ , ద్వితీయ సంవత్సరాలలో సెయింట్ ఆన్స్ కళాశాల విద్యార్థినులు విజయకేతనం ఎగరవేశారు. ద్వితీయ సంవత్సరం ఎం.పి.సి.లో ప్రియాంక పాండే కి 1000 మార్కులకు గాను 976 మార్కులు,బై.పి.సి. లో ప్రజ్ఞా ప్రీతి మహంతికి 976 మార్కులు, సి.ఇ.సి. లో రేణుక శ్రీ కి 937 మార్కులు, ఎం.పి. హెచ్.డబ్ల్యు.లో ఎల్.కీర్తి కి 968 మార్కులు,సి.ఎస్.సి.లో రూపా తనూజకు 976 మార్కులు,ఎం.ఎల్.టి. లో పి. యోగితకు 958 మార్కులు వచ్చాయి. అదే విధంగా ప్రథమ సంవత్సరం ఎం.పి.సి.లో నాగజ్యోతికి 470 కి గాను 450 మార్కులు, బై.పి.సి. లో శ్రేయ పుయాత్ కు 440 కి గాను 432 మార్కులు, సి.ఇ.సి. లో జయశ్రీ కి 500 గాను 445 మార్కులు, ఎం.పి. హెచ్.డబ్ల్యు. లో జి.దీపికకు 500 కు గాను 474 మార్కులు, సి.ఎస్.సి. లో కె.నవ్యకు 492 మార్కులు, ఎం.ఎల్.టి. లో చంద్రకళకు 493 మార్కులు వచ్చాయి. మొత్తం మీద ద్వితీయ సంవత్సరం జనరల్ కోర్సుల్లో 81%, ప్రథమ సంవత్సరం 73%బీ ఒకేషనల్ కోర్సుల్లో ద్వితీయ సంవత్సరం 88%, ప్రథమ సంవత్సరం 93% విద్యార్థినులు ఉత్తీర్ణులు అయ్యారు. వీరందరిని కళాశాల ప్రిన్సిపాల్ సిస్టర్ కేస్లీన్ అభినందించారు.

ఇంటర్ పరీక్ష తప్పిందని యువకుడు ఆత్మహత్య

విశాలాంధ్ర-తగరపువలస : శనివారం విడుదలైన ఇంటర్ పరీక్ష ఫలితాలలో ఫెయిల్ అయ్యాననీ మనస్థాపంతో యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన తగరపువలసలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం తగరపువలస ఒకటో వార్డు కొండపేట ప్రాంతానికి చెందిన జి. చరణ్ ఇంటర్ పరీక్షా ఫలితాలు లో ఫెయిల్ అయ్యాడు. దాంతో యువకుడు మనస్థాపం చెంది ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కొనఊపిరితో ఉన్న ఆ యువకుడిని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు.

మాజీ ఏఎంసి చైర్మన్ కోరాడ నాగభూషణ రావు కుటుంబాన్ని పరామర్శించిన చిన్న శ్రీను

విశాలాంధ్ర-ఆనందపురం: ఆనందపురం మండలం వేములవలస గ్రామానికి చెందిన భీమిలి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కోరాడ నాగభూషణరావు కుటుంబాన్ని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్, వైఎస్ఆర్సిపి విజయనగరం జిల్లా పార్టీ అధ్యక్షులు , భీమిలి నియోజకవర్గం సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) శనివారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇటీవల నాగభూషణ ఆత్మహత్య చేసుకోవడంతో మూడవ రోజు చిన్నకర్మ రోజున కుటుంబ సభ్యులను పరా మర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఆనంద పురం ఎంపీపీ మజ్జి శారదా ప్రియాంక , మండల పార్టీ ప్రెసిడెంట్ బంక సత్యం, జడ్పిటిసి కోరాడ వెంకటరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తులు ఆహ్వానం

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్: జిల్లా షెడ్యూల్డు కులముల సేవా సహకార సంస్థ, విశాఖపట్నం జిల్లా, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్.సి. నిరుద్యోగ యువతకు రూ.16.88 కోట్ల రూపాయల విలువ గల 32 రకాల వివిధ స్వయం ఉపాధి పథకములు అమలు చేయుటకు ఆమోదం తెలుపింది.ఏపి-ఓబిఎంఎంఎస్ ద్వారా ఆన్ లైన్ లో (https://apobmms.apcfss.in) 14.04.2025 నుండి 10.05.2025 వరకు అవకాశం దరఖాస్తులు చేసుకోవచ్చు .. ధరఖాస్తు చేయు అభ్యర్థుల వయస్సు 21 నుండి 50 సం.ల లోపు ఉండాలి. అభ్యర్థులు ఆధార్ కార్డు, పాన్ కార్డు, తెల్ల రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రములు కలిగిఉండవలెను. ట్రాన్స్ పోర్టు సెక్టార్ కి ధరఖాస్తు చేసుకున్న వారికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగియుండాలి. విశాఖపట్నం జిల్లాలో మొత్తం 406 యూనిట్లకు గాను రూ.16.88 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అందులో రూ.6.68 కోట్ల రూపాయలు సబ్సిడీగాను, బ్యాంకు లోను రూ.9.35 కోట్లు గాను, లబ్ధిదారుని వాటా రూ.0.84 కోట్లుగా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఇందులో కనిష్టం రూ.1.00 లక్ష నుండి గరిష్టంగా రూ.4.00 లక్షల వరకు సబ్సిడీ తో కూడిన ఐఎస్ బి సెక్టార్, ట్రాన్స్పోర్టు సెక్టార్ మరియు అగ్రికల్చర్ సెక్టార్ పథకములకు మంజూరు చేయటం జరిగిందిదని జిల్లా కలెక్టర్ ఓ ప్రకటనలో తెలిపారు.

వేగి ఆదినారాయణ జ్ఞాపకార్థం పెందుర్తిలో చలివేంద్రం

విశాలాంధ్ర-పెందుర్తి : కీర్తిశేషులు వేగి పెద్ద ఆదినారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారుడు వేగి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శనివారం పెందుర్తి జంక్షన్ లో చలివేంద్రం ఏర్పాటు చేశారు. తల్లి వేగి మాలతి చేతుల మీదుగా ఆదినారాయణ 17వ వర్ధంతిని పురస్కరించుకొని చలివేంద్రాన్ని ప్రారంభించి మొదటి రోజు సుమారు వెయ్యి మంది పాదచారులు ప్రయాణికులు వ్యాపారులు వర్తకులు విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వేగి శ్రీనివాసరావుతో పాటు తమ్ముడు వేగి మహేష్, వేగి కనకరాజు వేగి బుజ్జి, కాండ్రేకుల వెంకట్రావు, మురళి, శ్రీను, అమీదు తదితరులు పాల్గొన్నారు.

సినీ హబ్ గా విశాఖ...

భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

స్టూడియో స్థాపనకు అల్లు అరవింద్ లాంటి స్టార్ ప్రొడ్యూసర్ల ఆసక్తి

ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కి భూమి కేటాయిస్తాం

విశాలాంధ్ర బ్యూరో-విశాఖపట్నం: సినిమా పరిశ్రమను తరలిం చడం ద్వారా విశాఖను సినీ హబ్‌గా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం కృషి చేస్తోందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. హైదరాబాద్ లో సినీ పరిశ్రమ కు కేరాఫ్ అడ్రస్ గా ఉన్న ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను విశాఖలో ఏర్పాటు చేయడం కూడా దీనికి ఒక కారణంగా పేర్కొన్నారు. కేవలం ఒక క్లబ్ గానే కాకుండా సినీ సాంకేతిక నిపుణులకు ఇక్కడ శిక్షణ ఇవ్వాలన్న ఆలోచన ఉందని తెలిపారు. తిమ్మాపురం సమీపంలోని ఫిల్మ్ నగర్ సెంటర్ ను శనివారం సందర్శించిన ఆయన తనను కలిసిన మీడియాతో మాట్లాడారు. తగిన మౌలిక సౌకర్యాలు కల్పిస్తే విశాఖ రావడానికి అనేకమంది నటీనటులు ఆసక్తి చూపిస్తున్నారని, ప్రభుత్వం ఆ దిశగా ప్రయత్నాలు మొదలు పెట్టిందన్నారు. అల్లు అరవింద్ వంటి స్టార్ట్ ప్రొడ్యూసర్ లు స్టూడియో స్థాపనకు ఆసక్తి చూపిస్తున్నారని చెప్పారు. ప్రపంచంలో ఏ క్లబ్ లో లేని విధంగా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోర్ కమిటీ సభ్యుల తదనంతరం వారి వారసులు ఆ పదవుల్లో ఉండేలా నిబంధనలు మార్చుకున్నారని విమర్శించారు. విశాఖలో ప్రతిష్టా కరమైన వాల్తేర్ క్లబ్, గోల్ఫ్ క్లబ్, సెంచురీ క్లబ్ వంటి క్లబ్ లు అనేక ఏళ్లుగా నడుస్తున్నా, ఫిల్మ్ నగర్ సెంటర్ లా ఎప్పుడూ వివాదాస్పదం కాలేదన్నారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ కోసం గతంలో తొట్లకొండపై ప్రభుత్వమిచ్చిన 10 ఎకరాల భూమిపై పురావస్తు శాఖ అభ్యంతరం వ్యక్తపరచడంతో వెనక్కి తీసుకున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, సినీ పరిశ్రమకు చెందిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి సెంటర్ కు అవసరమైన భూమిని కేటాయించేలా చేస్తామని హామీ ఇచ్చారు.

వైసీపీ హయంలో రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చేశారు

వైసీపీ హయంలో ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను రాజకీయ పునరావాస కేంద్రంగా తయారు చేశారని గంటా మండిపడ్డారు. ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ప్రక్షాళన చేయాల్సిన బాధ్యత స్థానిక ఎమ్మెల్యేగా తనపై ఉందన్నారు. మధ్యతరగతికి సైతం అందుబాటులో ఉండేలా సభ్యత్వ రుసుం నిర్ణయించిన సెంటర్ లో ఎలాంటి వివాదాలు లేకుండా ఉండాలనే ఆలోచనతో పాత కమిటీని రద్దు చేసి, కొత్తగా ఎన్నికలకు వెళ్లాలని సభ్యులు నిర్ణయించారని వివరించారు. రాజకీయాలకు, గ్రూపులకు తావు లేకుండా ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను అభివృద్ధి చేస్తామన్నారు. ఎమ్మెల్యే పి. విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ విశాఖ అధ్యక్షుడిగా, ఐటీ అసోసియేషన్ అధ్యక్షుడిగా పని చేసిన అనుభవం తనకుందని, ఫిల్మ్ నగర్ కల్చరల్ సెంటర్ ను ఉన్నతమైన క్లబ్ గా తీర్చి దిద్దాలనే ఉద్దేశంతో అధ్యక్షుడిగా పోటీలో నిలిచానని తెలిపారు.

ఎన్టీఆర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

మండపేట ఎమ్మెల్యే జోగేశ్వరరావుకు తెలుగు శక్తి అధ్యక్షులు బీవీ రామ్ వినతి

విశాలాంధ్ర-విశాఖ సిటీ : ఎన్టీఆర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరుతూ మండపేట ఎమ్మెల్యే వేగుల జోగేశ్వరరావుకు తెలుగు శక్తి అధ్యక్షులు బీవి రామ్ వినతి పత్రాన్ని అందజేశారు. మండపేట లోని తన క్యాంపు కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యే జోగేశ్వరరావును కలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భావితరాలకు ఎన్టీఆర్ ని ఒక స్ఫూర్తిగా చేయగలరని ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆధ్యాత్మికపరమైన తేదీలతో పాటు ప్రముఖుల, వర్ధంతి జయంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించేందుకు ఒక జాబితా విడుదల చేసిందన్నారు. ఈ జాబితాలో ఎన్టీఆర్ పేరు కూడా చేర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. "సమాజమే దేవాలయం - ప్రజలే నా దేవుళ్ళు" అని నినదించి, అట్టడుగు, బడుగు బలహీన వర్గాల ప్రజలు సంక్షేమానికి అనేక పథకాలు అమలుచేసి, స్వచ్ఛమైన, సమర్థవంతమైన పాలనతో తెలుగుజాతి గౌరవాన్ని ప్రపంచం నలుమూలలా వ్యాప్తి చేసిన మహానుభావుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సతీమణి భారతి పై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆరోపణలు ఎదుర్కొంటున్న ఐటీడీపి కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్ట్ చేయడం ద్వారా పోలీసులు తమ పారదర్శకతను చాటుకున్నారన్నారు. మరి పోలీసులను గుడ్డలు ఊడదీసి కొడతానని, చంద్రబాబును తుపాకీ తో కాల్చాలని చెప్పడంతో పాటు అనేక సందర్భాలలో అభ్యంతర వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్మోహన్ రెడ్డిని ఎప్పుడు అరెస్టు చేస్తారని రామ్ ప్రశ్నించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి తక్షణమే అరెస్టు చేసి జైలుకు పంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రపంచంలోనే ఎక్కడా లేని విధంగా 12 సంవత్సరాలుగా బెయిలుపై ఉన్న వ్యక్తి వైయస్ జగన్మోహన్ రెడ్డి మాత్రమేనని పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన వైయస్ జగన్ తో పాటు అంబటి రాంబాబు, పేర్ని నాని, కొడాలి నాని, ఆర్కే రోజా, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారామ్ ను అరెస్ట్ చేయాల్సిన అవసరం ఉందన్నారు.

వెలువడిన ఇంటర్ ఫలితాలు

రెండవ స్థానంలో అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల

బి. సిరిజోయ్ | ఎస్‌కె సున్నితీ భాయ్ | బి. దుర్గా

విశాలాంధ్ర-గాజువాక : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఇంటర్మీడియట్ ఫలితాలు ఎట్టకేలకు విడుదలయ్యాయి. ఎనలేని ఆసక్తిని కనబరిచిన విద్యార్థులకు ఈ ఫలితాలు శుభం కార్డుని ఇచ్చాయి. ఈ క్రమంలో గాజువాక నియోజకవర్గం అగనంపూడి ప్రభుత్వ జూనియర్ కళాశాల జిల్లాలో రెండవ స్థానంలో నిలవడం పట్ల స్థానికులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ జి సుధాకర్ బాబు, ఏడి సి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ, ఇంకా అధ్యాపక బృందం ఫలితాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేస్తూ విద్యార్థులకు శుభాభినందనలు ప్రకటించారు. ఈ మేరకు ప్రిన్సిపాల్ జి సుధాకర్ బాబు ఇచ్చిన సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఎంపీసీ సీఈసీ హెచ్ఎఈ సి గ్రూపుల్లో రెండవ సంవత్సరం 91 మంది విద్యార్థులు హాజరైతే 62 మంది ఉత్తీర్ణత సాధించారు. ఇది కాలేజీ స్థాయిలో 60 శాతం ఉత్తీర్ణతను నమోదు చేశారు. అదే గత సంవత్సరం 59% నమోదు చేశారు. దీంతో పోల్చి చూసినప్పుడు ఈ విద్యా సంవత్సరం తొమ్మిది శాతం వృద్ధిరేటు నమోదు చేశారు. ఇది ఇలా ఉంటే ఎంపీసీ టాపర్గా బి సిరి జాయ్, సీఈసీ టాపర్గా సిహెచ్ సిరి, హెచ్ ఇ సి టావర్ గా పి కార్తీక్ నిలిచారు. ఇక ఈ విద్యా సంవత్సరంలో ఒకేషనల్ గ్రూపులలో ఫలితాలు చూసినప్పుడు ఎం పి హెచ్ డబ్ల్యు, ఈ ఈ టి లలో 41 మంది విద్యార్థులు హాజరైతే, 30 మంది ఉత్తీర్ణులై 73% నమోదు చేశారు. ఎం పి హెచ్ డబ్ల్యు టాపర్గా బి దుర్గా, ఈ ఈ టి టాపర్ గా ఎస్ లావణ్య నిలిచారు. అదేవిధంగా తొలి సంవత్సరం ఫలితాలు చూస్తే 130 మంది విద్యార్థులు హాజరైతే, 59 మంది ఉత్తీర్ణులయ్యారు. 45. 38 శాతాన్ని నమోదు చేశారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే ఐదు శాతం వృద్ధిరేటును నమోదు చేసింది. ఇందులో ఎంపీసీ టాపర్గా కె నిహారిక, సిఇసి టాపర్ గా జె సోను సిద్ధు, హెచ్ ఈ సి టాపర్గా ఎస్ ప్రమోద్ కుమార్ నిలిచారు. ఇక మొదటి సంవత్సరం ఒకేషనల్ ఫలితాలకు వస్తే ఇందులో 78 మంది విద్యార్థులు హాజరవగా, 63 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. ఈ క్రమంలో 81% ఉత్తీర్ణతను నమోదు చేశారు. అలాగే ఎం పి హెచ్ డబ్ల్యు టాపర్గా ఎస్ కే సునాతిబి నిలిచారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులందరికీ కళాశాల ప్రిన్సిపాల్ సహా అధ్యాపక బృందం అభినందనలు తెలిపింది.

ఎమ్మెల్యే పంచకర్ల ప్రజా దర్బార్

విశాలాంధ్ర-పెందుర్తి: పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ క్యాంప్ కార్యాలయంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు శనివారం ఉదయం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెందుర్తి, సబ్బవరం, పెదగంట్యాడ, జీవీఎంసీ జోన్ 8,జోన్ 6 పరిధిలో ఉన్న వార్డుల ప్రజల నుండి పలు సమస్యలకు సంబంధించిన వినతి పత్రాలు ఫిర్యాదులను ఎమ్మెల్యే రమేష్ బాబు స్వీకరించారు. ప్రజా దర్బార్ కార్యక్రమంలో మొత్తం 75 వినత పత్రాలు స్వీకరించి సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ప్రజల నుండి స్వీకరించిన వినతి పత్రాల్లో ప్రధానంగా భూ ఆక్రమణలు, చెరువులు, గెడ్డలకు సంబంధించిన ఫిర్యాదులు , పెన్షన్ మంజూరు కొరకు, త్రాగునీటి సమస్య కొరకు, రోడ్లు, కాలువలు, మధుములు నిర్మాణాలు పార్కుల అభివృద్ధి గ్రామాలు, వార్డులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు కొరకు ఎక్కువ శాతం ఫిర్యాదులు అందినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు ఈ సమస్యలన్నిటిని సత్వర పరిష్కారం కొరకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.

హనుమాన్ బైక్ ర్యాలీ

ఆనందపురంలో ప్రారంభించిన ప్రముఖులు

విశాలాంధ్ర-ఆనందపురం: శ్రీ హనుమన్ జయంతిని పురస్కరించుకుని ఆనందపురం నుంచి విశాఖ ఆర్కె బీచ్ లోని కాళీమాత మందిరం వరకు శనివారం మధ్యాహ్నం బైక్ ర్యాలీనీ మాజీ రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు ,హనుమాన్ విజయోత్సవ కమిటీ ప్రతినిధి తమ్మిన నరసింగరావు,జీరు కైలాస రెడ్డి ఆధ్వర్యంలో శనివారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఆనందపురం గాయత్రి డిగ్రీ కళాశాల మైదానం నుంచి బైక్ ర్యాలీ ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆనందపురం పూలమార్కెట్ నుంచి మధురవాడ, పీఎం.పాలెం మీదగా విశాలాక్షినగర్ వద్ద బీచ్ రోడ్డులోకి ప్రవేశించి తేనేటిపార్కు,వుడా పార్కు మీదగా కాళీమాత ఆలయానికి చేరుకుంటుందన్నారు. అనంతరం బీచ్ రోడ్డులో హనుమాన్ శోభాయాత్ర ఉంటుందన్నారు.ఈ కార్యక్రమలో బిజేపి, జన సేన నాయకులు, పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్,కే. రామనాయుడు,శాఖరి శ్రీను బాబు, తమ్మిన అప్పల రాజు,మీసాల రాము నాయుడు , కోరుకొండ మూర్తి,పద్మనాభం, ఆనందపురం,భీమిలి మండలాల నుంచి అన్ని పార్టీల నాయకులు కార్యకర్తలు, హనుమాన్ విజయోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.భీమిలి నియోజకవర్గంలో హనుమాన్ బైక్ ర్యాలీ భక్తులంతా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గ్రాండ్ బేలో వేగా జ్యువెలర్స్ ఆభరణాల ప్రదర్శన ప్రారంభం

విశాలాంధ్ర-విశాఖపట్నం: ప్రముఖ ఆభరణాల సంస్థ వేగా జ్యువెలర్స్ అద్భుతమైన దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద వివాహ ఆభరణాల ఎగ్జిబిషన్ ను విశాఖలోని బీచ్ రోడ్డు దరి హెూటల్ హెూటల్ గ్రాండ్ బేలో ఏర్పాటు చేశారు. శనివారం వేగా జ్యువెలర్స్ మార్కెటింగ్ హెడ్ డిజైనర్ ఆస్నా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ ఎగ్జిబిషన్లో అత్యంత సాంప్రదాయమైన వివిధ రకాలు గల వివాహ ఆభరణాలను విశాఖ ప్రజలు కొరకు గొప్ప ఆఫర్ల తో వేచి ఉన్నాయి అని. ఈ మూడు రోజుల ప్రదర్శనను విశాఖ ప్రజలందరూ వినియోగించు కోవాలని కోరారు. వేగా జ్యువెలర్స్ బిజినెస్ హెడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ ఎగ్జిబిషన్లో ప్రత్యేకమైన ఆఫర్ల కోసం వివరించారు. గోల్డ్ ఆభరణాలపై మజూరి చార్జీ లేకుండా, అన్ కట్ డైమండ్ ఆభరణాలపై మజూరి, తరుగు లేకుండా అలాగే వజ్రఆభరణల పై ఒక క్యారెట్ పై 25 శాతం తగ్గింపు ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగా జ్యువెలర్స్ మేనేజర్లు గౌరీశంకర్, సత్య ప్రసాద్, బాలదుర్గాప్రసాద్, హైదరాబాద్, విజయవాడ, కాకినాడ సేల్స్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ మూడు రోజుల ప్రదర్శన ఏప్రిల్ 14 వరకు అందుబాటులో ఉంటుందని చెప్పారు.

ఘనంగా ఉత్తరాంధ్ర మాల గెజిటెడ్ అధికారుల ఆత్మీయ సమావేశం...

విశాలాంధ్ర-విశాఖ కలెక్టరేట్ : విశాఖ పౌర గ్రంథాలయం లో ఉత్తరాంధ్ర మాల గజిటెడ్ అధికారుల ఆత్మీయ సమా వేశం శనివారం జరిగింది. ఈ సమావేశంలో ఉత్తరాం ధ్రలో ఉన్నటువంటి ఆరు జిల్లాల అధికారులు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ డాక్టర్ ప్రవీణ్ కుమార్ రిటైర్డ్ డీ ఎం అండ్ హెచ్ ఓ సూపరిండెంట్ ఇంజనీర్లు విజయనంద్ , పురుషోత్తం సురేష్ , పురుషోత్తం , రామకృష్ణ, వెంకటేశ్వర్లు , శంకరయ్య , రత్న ప్రసాద్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాల గజిటెడ్ అధికారుల ఐక్యతను కార్యచరణ మరియు రాష్ట్రంలో మాల గజిటెడ్ అధికారుల ఐక్యత సంఘాన్ని ఏర్పాటు చేసేందుకు వ్యూహరచన చేశారు. రాష్ట్రస్థాయిలో సుమారు 1500 మంది మాల గజిటెడ్ అధికారులు నమోదైనట్లుగా వివరించారు. యొక్క సమావేశంలో మాలగజిరేట్ అధికారుల యొక్క సమస్యలను రాష్ట్రస్థాయిలో పరిష్కరించవలసిన వారికి రాష్ట్ర కార్యవర్గం చర్య తీసుకుంటుందని అదేవిధంగా జిల్లాస్థాయిలో ఉన్నటువంటి సమస్యలు స్థానిక జిల్లా కార్యవర్గాలు పనిచేసే అధికారులకు అండగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఉత్తరాంధ్ర జిల్లాలు ఉన్నటువంటి డిఎస్పీలు, అడిషనల్ ఎస్పీలు, సిఐలు, ఎస్సైలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్, తాసిల్దారులు డిప్యూటీ తాసిల్దారులు, జీవీఎంసీ డైరెక్టర్లు, ఆర్టికల్చర్ , అగ్రికల్చర్ అధికారులు, జిల్లా ఆడిట్ అధికారులు, ట్రెజరీ అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఎంపీడీవోలు, జిల్లా నీటిపారుదల యాజమాన్య సంస్థ అధికారులు లెక్చరర్లు పాల్గొన్నారు.

కళాశాల రోజులను యువత సద్వినియోగం చేసుకోవాలి

కేంద్ర మంత్రి కింజారాపు రామ్మోహన నాయుడు

వేడుకగా శ్రీ వృక్ష విద్యాసంస్థల నూతన ప్రాంగణ ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-పియం పాలెం : కళాశాల రోజులలో తమ పూర్తి సమయాన్ని చదువులపై దృష్టి పెట్టి తమ అభివృద్ధికి,నూతన ఆవిష్కరణలకు యువత వినియోగించాలని కేంద్ర పౌర విమాన శాఖా మంత్రి కింజారాపు రామ్మోహన నాయుడు అన్నారు. శనివారం కార్ షెడ్ కూడలి, అంతర్జాతీయ క్రికెట్ మైదానం చేరువలో శ్రీ వృక్ష విద్యాసంస్థల నూతన ప్రాంగణంలి (జూనియర్ ఇంటర్ కళాశాల) ను ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా కేంద్ర మంత్రివర్యులు కింజరాపు రామ్మోహన నాయుడు,రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు, విశిష్ట అతిథులుగా భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు,ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, ప్రభుత్వ విప్.. ఇచ్ఛాపురం నియోజకవర్గ శాసనసభ్యులు బెందాళం అశోక్ బాబు,విశాఖఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు విష్ణుకుమార్ రాజు,ఎన్.ఐ.ఎఫ్.ఎస్. విద్యాసంస్థల అధినేత సునీల్ మహంతి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి శ్రీ వృక్ష విద్యాసంస్థను ప్రారంభించారు. కళాశాల అధినేత, డైరెక్టర్ బీవీ రమణమూర్తి దంపతులకు అభినందనలు తెలిపారు. కేంద్ర మంత్రివర్యులు కింజారాపు రామ్మోహన నాయుడు మాట్లాడుతూ.. శ్రీవృక్ష విద్యాసంస్థలు విద్యార్థుల భవిష్యత్తుకు నాంది పలకాలని ఆకాంక్షించారు.విద్యార్థి భవిష్యత్ జీవితాన్ని, వ్యక్తిత్వాన్ని నిర్ధారించే సమయంగా కళాశాల రోజులు నిలుస్తాయని అన్నారు.భవిష్యత్ జీవనానికి కళాశాల విద్య పునాదిఅని,తమ లక్ష్య సాధనకు ఇంటర్మీడియట్ నుండి బలమైన పునాదులు వేసుకోవాలని అన్నారు. నేర్చుకోవాలనే తపన కలిగి ఉండాలని సూచించారు. విజయపజయాలు సర్వసాధారణమని జిజ్ఞాస,ఆసక్తి కలిగి ఉండడం ప్రధానమన్నారు. వ్యక్తి జీవితాన్ని మూడు అంశాలు ప్రభావితం చేస్తాయని చెప్పారు. మనిషి మేధస్సుకు కష్టించేతత్వం జోడిస్తే మెరుగైన ఫలితాలు సాధించవచ్చు అని తెలిపారు. శ్రీ వృక్ష విద్యాసంస్థల విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు కలగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.విద్యార్థులు తమ మేదస్సును,జ్ఞానాన్ని నూతన ఆవిష్కరణలు జరపడానికి వినియోగించాలని సూచించారు.సమాజం పై బాధ్యతను విద్యార్థులకు తెలియజేయాలని అన్నారు. కార్యక్రమంలో 6వ వార్డు టిడిపి అధ్యక్షులు దాసరి శ్రీనివాస్,5వ వార్డ్ అధ్యక్షులు నాగోతి వెంకట సత్యనారాయణ,(జపాన్),నమ్మి రమణ,గరే గురునాథ్,కానూరు అచ్యుతరావు తదితరులు పాల్గొన్నారు.